# మాషీ

నెసులి చంద్రమతిగారు

'మాషీ'

'ఏమి జ్యోతిన్, మాట్లాడక కొంచెంసేపు పండుకొని నిద్రపో, చాలా ప్రొద్దయింది'

'అయితే అయిందిగాని ఏమి పరవాలేదు. నేనిక ఎన్నోదినాలు బ్రతకను. నాజీవితము పూర్తికా వచ్చింది. మణి వాళ్ల తండ్రియింటికి వెళ్లాలికదా అని ఆలోచిస్తున్నాను. ఆయనిప్పు డెక్కడున్నాడు? మర్చిపోయాను?'

'శీతారామపురంలో'

'ఔనౌను. శీతారామపురంకదూ, మణిని అక్కడికిపంపించు. అది మొదలే దృఢస్థురాలుకాదు. అందులో జబ్బుమనిషిదగ్గర వుంటటం మంచిదికాదు'

'నీవు చెప్పేది చాలాబాగుందే, ఆమె నిన్నీస్థితిలో ఎలా విడ్చివెళ్లుతుంది?'

'డాక్టరేమిచెప్పినది మణికి తెలుసునా?'

'ఒకరు చెప్పాలా? చూస్తే నీస్థితి ఎట్లావుండేది తెలీదా?'

'మొన్నను ఒకదినం మాటమీద వాళ్లఅమ్మగారింటికిపోతే బాగుండునని చెపితేనే వూరికే ఏడ్చింది'

... ... ...

'ఏమమ్మా మీతండ్రిదగ్గరనుంచి కబురేమైనా వచ్చిందా? అనంతు వచ్చినాడే.'

'ఔను. వచ్చేశుక్రవారంనాడు మాచిన్నచెల్లెలికి అన్నప్రాసనపండుగ చేస్తారట. అందుకని నేను....'

'అలాగా మీచెల్లెలికి ఒక బంగారుగొలుసు తీసి కానుకగా పంపించు, మీవాళ్లు సంతోషపడతారు'

'కాదు నేనే పోవాలనుకుంటున్నాను. నేను నాచెల్లెలు పుట్టినవెనుక చూడనేలేదు. నాకు దాన్ని చూడాలని చాలా ఆశగావుంది.'

'సరి సరి! జ్యోతిన్‌ని ఈస్థితిలోవదలిపెట్టి వెళ్లతావా? నీకు డాక్టరేమిచెప్పినది తెలీదా?'

'ఇప్పుడేమి తొందరలేదుకదా చెప్పాడు.'

'ఆయనలా చెప్పినప్పటికి చూస్తే నీకు తెలీటంలేదా?'

'నాకు ముగ్గురు తమ్ములతరువాత యిదే చెల్లెలు. అందరికి అదంటే చాలాముద్దు. పండుగ చాలా బాగా చేయబోతారట. నేనుగనుక పోకపోతే మాఅమ్మ మనసు నొచ్చుకుంటుంది.'

'ఔనౌను మీఅమ్మ ఏమనుకుంటుందో నాకు తెలీదుగాని, మీనాన్నమాత్రం యిప్పుడు జ్యోతిన్‌ని విడిచివస్తే కోప్పడుతారు. నాకు బాగాతెలుసు.'

'మీరు మానాన్నకు, ఆయన వంటిసంగతి కేమీ భయపడవలసిన కారణంలేదు. నేను వెళ్లినప్పటికి పరవాలేదు, పోయిరావచ్చునని ఒకజాబు వ్రాయండి'

'బాగాచెప్పావు! నిజం, నీవు వెళ్లితేనేమి వుంటేనేమి. వెళ్లినందువల్ల ఏమినష్టంలేదు. కాని జ్ఞాపకం వుంచుకో, నేనుగనుక మీనాయనకు జాబువ్రాసానంటే నామనసులో వుండేదంతా వ్రాస్తాను. మరి నీయిష్టం.'

'అలాగయితె మీరేమీ వ్రాయనేవద్దు. నేనే నాథర్తనవుతాను. ఆయనేమీ అడ్డుచెప్పరు.'

'అమ్మాయీ, నీచేతలకి నేనెంతో వోర్చుకొని వున్నాను. యీపైని వొకనిముషంకూడా ఓర్చుకోలేను. నీసంగతి మీ నాయనకు బాగా తెలుసు. ఆయనను మోసపుచ్చలేవు లే'.

మాషీ వెళ్లిపోయిన తర్వాత మణి తన గది లోకి పోయి అలిగి పక్కమీద పండుకుంది. వారి యిరుగు పొరుగునవున్న స్నేహితురాండ్రువచ్చి. ఏమి సంగతని అడిగారు.

'చూడండీ ఎంత బాగుందో! నాచిన్న చెల్లెలికి అన్నప్రాశన చేస్తుంటే నన్ను పోనియ్యకుండా వున్నారు'

'ఔనుమరి. నిజముగా నీవు పోదలచుకున్నావా? నీ పెనిమిటికంత జబ్బుగావుంటే'

'ఆయనకు నేనేమి చేస్తున్నాను? ఎంత ప్రయత్నించినాకూడా చేయలేను. అసలు ఈయింట్లో వుండటానికి నాకేమీ బుద్ధిపుట్టడంలేదు. వంటరిగా యీ యింట్లో నాకేమీ తోచడంలేదు. సహించలేకుండా వున్నాను ఇదంతా'

'నీవు వొక వింతమనిషిలాగ వున్నావే'

'నాకు మీమాదిరి ఎవరేమనుకుంటారో అన్న భయంచేత నటించడం తెలీదమ్మా!'

'సరే ఏమిటి నీవూహ'

'నేను పోతాను, ఎవరు నన్ను ఆపలేరు'

'ఆ! ఎంత దయలేనిమనిషివమ్మా'

... ... ...

మణి ఆమె తల్లిగారింటికిపోవు తలంపుకే అంత వ్యసనపడిందనేసంగతి వినడంతోటే జ్యోతిన్ పడక మీద లేచికూర్చున్నాడు, దిండుసరిగావేసి ఆనుకొని.

'మాషీ! ఆకిటికీతలుపు కొంచెం తెఱచి ఆలాంతరును తీసి 'మరుగ్గాపెట్టు' అని కిటికీలోనుండి ఆకాశము వైపుచూస్తూ ఏదో ఆలోచించాడు. మాషీ అతను నిద్రపోతున్నాడనుకొంది. జ్యోతిన్ వున్నంట్టుండి 'మాషీ మీరంతా అనుకున్నట్లు సుందువలె లేదిప్పుడు మణి కదూ? ఇక్కడుండటానికే యిష్టం లేదు, ఎప్పుడూ రొసరొసలాడుతూ వుంటుందనికదా మీ రనుకోవడం? యిప్పుడు చూచావా?'

'ఔను బాబా, నేనిప్పుడు తెలుసుకున్నాను. ఎవరికీ అనుభవముమీదగాని ఏవిషయం తెలీదు. నీవిక పండుకో'

'నన్ను కొంచెం మాట్లాడనీ, కొంచెంసేపు ఆలోచించనీ ఏమి పరవాలేదు, మాషీ'

'అయితే అలాగే నీయిష్టం'

'ఒకప్పుడు మణియొక్క హృదయాన్ని నేనాకర్షింపలేకపోయానని నేనెంతో వ్యసనపడి వున్నాను. కాని నీవుమాత్రం సహించలేకపోయావు'

'లేదు జ్యోతిన్ నీవామాట అనవద్దు. నేనుకూడా ఎంతోఓర్పుతోనే వున్నాను'

'మనం యిష్టంవచ్చినప్పుడు మార్చుకొనడానికి మన మనస్సులు వట్టి మట్టిపెళ్లలతోటి చేయబడలేదు. సులభంగా మణియొక్క మనస్సు లాగుకొనడానికి చూచానుగాని తనమనసు తనకే తెలీలేదని ఒకప్పుడు తెలుసుకుంటుందని నాకు మొదట నేతోచింది.'

'అవును...'

'అందుకనే దాన్నిగురించి చూచీచూడనట్లు వున్నాను'

మాషీ ఒక నిట్టూర్పువిడిచి యోచనచేయసాగింది. ఎన్నిమార్లో జ్యోతిన్, రాత్రులు వసారాలో వానకు తడుస్తోన్నా, పడకగదికిపోవడాని కిచ్ఛపడక పచార్లు చేస్తూంటాడు. ఎన్నిమార్లో తలనొప్పిలో బాధపడుతూన్నప్పుడు మణివచ్చి తనకు వుపచారంచేస్తుందా అని వాపోతూంటాడు. ఆసమయాల్లో మణి సినిమాకు వెళ్లుటకు తయారవుతూంటుంది గాని, అతన్నిగురించిన తలపేలేదు. మాషీకితప్ప అతని మనస్సులోని వేదన మరియొకరికి తెలీదు.

ఇన్నిదినములుగా దేనికై వేచియున్నాడో అది నేటికి లభించిందికదా, తనకోర్కె ఫలించిందికదా అని జ్యోతిన్ సంతోషించాడు. తనహృదయములో మణియొక్క రూపము, ప్రేమతో పూజ్యతతో ముద్రించుకున్నాడు.

మాషీ మరల జ్యోతిన్ నిద్రపోతున్నాడని అనుకుంది. గానీ, అతను తిరిగి ప్రారంభించాడు.

'నేను మణితో కూడా సంతోషముగా వుండలేదని మణి నన్ను సంతోషపెట్టలేదని, నీకు మణిమీద కోపమువచ్చిందని నాకు తెలుసుకానీ, మాషీ, సుఖము లనేవి ఆనక్షత్రాలలావుంటాయి. అవి చీకటినంతనీ పోగొట్టలేవు, నడుమనడుమ వదలివేస్తూవుంటాయి. అట్లనే మనము జీవితములో ఎన్నోతప్పులు చేస్తాము. మనకు తెలియకుండానే నడుమనడుమ ఒకప్పుడు దానిలోనుండి నిజము ప్రకాశిస్తూవుంటుంది. అప్పుడు మనము యిదిమంచిది, యిదిచెడ్డదిఅని తెలుసుకో గలుగుతాము. నాకీదినము ఈఆనందమెక్కడనుండి వస్తోందో తెలియదు. సంతోషములో నాహృదయం నిండింది.'

మాషీ మెల్లగా ఆతనితల తడుముచు ఆచీకటిలో కన్నీరు కార్చింది.

'మాషీ, మణి యింతవయసులో వున్నప్పుడే నేను ......'

'చిన్నవయసా! నేను నాప్రాణప్రతిమను పోగొట్టు కున్నపుడిల్లాగే చిన్నదాన్ని. అయినప్పటికి నాహృద యంలో సర్వదాస్థాపించి పూజిస్తున్నాను. ఇది యొక ఎడబాటనుకుంటావా? దీనికన్న సంతోషం, మనజీవితానికి అత్యంత అధికమైనది కాదు.'

'మాషీ, మణియొక్కహృదయము మేలుకొనే సమయంలో నేను వెళ్లిపోతున్నాను.'

'నీవు దానినిగురించి ఏమి చింతపడవద్దు. మణి యొక్కమనసు మేలుకొంది. అదిచాలదూ?'

ఆసమయంలో జ్యోతిన్‌కు యిదివరకెప్పుడో విన్నపాట ఒకటి స్మరణకువచ్చింది 'ఓహృదయమా, నీవు ప్రేమించినపురుషుకు యింటివాకిటకు వచ్చి నప్పుడు నీవు మేలుకోలేదు, అతడు మరలిపోతూంటే ఆపదశబ్దమువిని మేలుకొన్నావు. అంధకారములో మేలుకున్నావు' అనేభావంగల ఆపాట యాతని చెవుల్లో మ్రోగింది.

'మాషీ యిప్పుడు గంటఎంతకి?'

'గంట తొమ్మిదయింది.'

'అంతేనా, నేను రెండో మూడో అనుకున్నాను. నాకు తెకువజాము అర్ధరాత్రిఅయింది. అయితే నన్ను అప్పుడే ఎందుకు పండుకోమన్నావు?'

'నీవు నిన్న ఎంతసేపు మాట్లాడుతూ మేలు కున్నావో నీకు తెలియదూ? అందుకు ఈవేళ కొంచెం ముందుగా పండుకుంటే మంచిదని పడుకో మన్నాను.'

'మణి నిద్రపోతూవుందా?'

'లేదు నీకు ఆహారము తయారుచేస్తోంది'

'ఆ! తానే చేస్తూవుందా? నిజంగానే?'

'అవును నీకిచ్చేఆహారమంతా తానే స్వంతంగా చేస్తూవుంటుంది.'

'అలాగా? మణికి వంటరాదనుకున్నా.'

'ఆడవాండ్లకు వంటనేర్చుకోవడం ఎంతసేపు? సమయము వచ్చినప్పుడు దానంతటదేవస్తుంది.'

'నేను ఇందాకా తిన్నపులుసు చాలా రుచిగా వుంది. నీవే దానిని చేశావనుకున్నాను'

'అయ్యో నేనుకాదు. నన్ను ఏదైనా చేయనిస్తుం దనుకున్నావా? నీపనంతా ఆమెయే చేస్తుంది. నీబట్టలుకూడా ఆమే వుతుకుతుంది. నీకెక్కడా మురికిలేకుండా శుభ్రముగా వుండవలెనని ఆమెకు తెలుసు. నీవుగనుక నీకూర్చునేగదిలోకివెళ్లిచూస్తే ఏమనుకుంటావో. అది అంతశుభ్రముగావుంచింది. నేను మణినిగనుక నీవుండేగదిలో తిరుగనిచ్చానంటే యింక అలసిపోయేంతవరకు తిరుగుతూనే వుంటుంది. అందుకనే, నేను పోవద్దంటాను. అయితే ఆమెకు రావాలని, చేయాలని కోరిక'

'మణికి వంట్లో బాగుందికదా మాషీ'

'ఆమెను నీజబ్బుగదిలోకి తరుచు పోగూడదని, అర్భకురాలని డాక్టరు చెప్పినాడు'

'మాషీ నీవు దానిని ఎట్లా రానియ్యకుండా వున్నావు?'

'నేను ఎట్లాచెపితే అట్లా వింటుంది. అయితే, అప్పటికప్పుడు నీవంటిస్థితినిగూర్చి యామెతో చెప్పుతూండాలి.'

నక్షత్రాలు ఆకాశంలో కన్నీటిబిందువుల్లా మెఱుస్తున్నాయి. జ్యోతిన్ తనయొక్క అంతరించబోయే జీవితానికి కృతజ్ఞతాపూర్వకముగా నమస్కరించేడు. మృత్యుదేవతకు అతివిశ్వాసముతో కుడిచేయి చాచాడు.

జ్యోతిన్ ఓపికలేనట్లు యొక నిట్టూర్పువుచ్చి 'మాషీ మణి యింకా నిద్రపోకుండావుంటే ఒక్కసారి యిక్కడికి రమ్మను, అయిదునిముషాలే వుంచుతాను. చాలాసేపు వద్దు. నేను వోవిషయం ప్రత్యేకంగా ఆమెతో చెప్పాలి.'

మణినిపిలవడానికి మాషీ బయటికివెళ్లింది.

అప్పుడు జ్యోతిన్‌యొక్క నాడి వేగంగా కొట్టుకొనడం మొదలెట్టింది. ఇదివరకెన్నడూ మణితో తన మనసువిప్పి మాట్లాడలేదు. మణివస్తే ఏమి మాట్లాడవలెనా అని యోచించాడు. ఈఅయిదు నిముషములైనా వృధాపోనివ్వకూడదనుకున్నాడు.

... ... ...

'షేదేమిటమ్మా ఎక్కడికే వెళ్లడంలేదుకదా?'

'అవును వెళ్లుతున్నాను శీతారాముపురానికి'

'ఎవరు నిన్ను తీసికొనిపోతారు?'

'అనంతు.....'

'ఈవేళకాదు మఱియొకదినం పోదువుగానిలే.'

'అంతా సిద్ధమయింది. కంపార్టుమెంటుకూడా రిజర్వుచేశాడు'

'అయితేనేమి పరవాలేదు. యీాదినం మంచిది కూడాకాదు. రేపుతెల్లవారి బయల్దేరివెళ్లు'

'మాషీ నీకంతా యిదొకపిచ్చి, దినంబాగులేదు యిది బాగాలేదదిబాగా లేదని. ఏమవుతుంది నేనీవేళ వెళ్లిపోతే?'

'ఈవేళ జ్యోతిన్ నీతో మాట్లాడవలెనని నిన్ను రమ్మన్నాడు'

'సరే అయితే యింకా కొంచెం వ్యవధివుంది, పోయి చూచివస్తాను'

'నీవుమాత్రం వూరికి వెళ్లుతున్నావని అతనితో చెప్పకూడదు'

'నేనుచెప్పను. అయితే చాలసేపు నేనుండటానికి వీలులేదు. రేపు నాచెల్లిలికి అన్నప్రాసన గనుక ఈవేళనే పోవాలి'

'మణీ, ఈఒక్కసారి నేనుచెప్పినట్లు విను. నీమనసు కొంచెం స్థిమితముచేసుకుని అతనిప్రక్కన కొంతసేపు కూర్చుని మాట్లాడిరా. నీతొందరపాటును అతనికి కనపఱచవద్దు'

'నేనేమిచేయను? నాకోఱకు రైలు కాచుకొని వుంటుందా? ఇంక పదినిమిషాలకు అనంతువస్తాడు. అంతవఱకు ఆయనదగ్గర కూర్చోగలను'

'వద్దు. అయితే పోనేవద్దు. ఈతొందరపాటుతో జ్యోతిన్‌దగ్గరకు నేను పోనియ్యను. ఓకఠినాత్మురాలా! నీవు ఇప్పుడు బాధించే నీమగడు త్వరలో ఈప్రపంచాన్ని విడిచిపోబోతున్నాడు. ఇదిగో నేను చెపుతున్నాను. నీవు నీయావజ్జీవము యీరోజును ఎన్నటికిని మరువలేవు. నీకు యిప్పుడు తెలియకపోయినా దేవుడొకడున్నాడని ఒకప్పటికైనా తెలుసుకోకపోవు'

'మాషీ నీవు అట్లా నన్ను శపించకూడదు'

'ఓ జ్యోతిన్! నానాయనా! నీవింకా ఎందుకిన్నాళ్లు బ్రతికివున్నావు? నీభార్య చేయుచేతల

కడ్డులేకుండావుంది. ఈపాపాని కంత్యంలేకుండా వుంది. ఈకఠినాత్మురాలి మనసెప్పుడు కరుగుతుందో కదా?' అని వెక్కి వెక్కి ఏడ్చింది మాక్షీ.

... ... ...

మాక్షీ కొంతసేపయినతరువాత జ్యోతిన్ నిద్ర పోతూంటాడనితలచి అక్కడికి వెళ్లింది. గాని ఈమె రావడంతోటే జ్యోతిక్ కదలడం మొదలెట్టేడు.

'మణి ఏమిచేసిందో చూడు'

'ఏమిజరిగింది? మణిరాలేదా? ఇంతఆలస్యమైందేమి?'

'నేనక్కడికి వెళ్లేటప్పటికి మణి వెక్కి వెక్కి ఏడుస్తూవుంది. ఎందుకంటే, నీకోసరం గంజిచేస్తుంటే అది అడుగు మాడిపోయిందట. తను నీకోసరం చేసింది అంత అజాగ్రత్తగా మాడ్చేసినానే అని ఆమెకు కష్టంగావుందిట. నేనుఓదార్చి పడుకోమని చెప్పివచ్చినాను. అందుకనే యిక్కడికి పిల్చుకొని రాలేదు.'

జ్యోతిక్‌కు మణిరాలేదని మనసుకు కష్టముగా వున్నప్పటికీ తనకిచ్చేఆహారము పాడుచేసినందువల్ల మనసు నొచ్చుకుంటున్నదే అని చాలాసంతసించాడు.

'మాక్షీ'

'ఏమి బాబా'

'నాకు అంత్యకాలము సమీపిస్తున్నదని బాగా తెలుసునుగాని నాకే చింతాలేదు. నాకొఱకు నీవు వ్యసనపడకు'

'లేదునాయనా, వ్యసపడను. నేను బ్రతికియుండుట మంచిది, చావు మంచిదికాదని ఎప్పుడు అనుకోను. మనమీప్రపంచములో ఎన్నాళ్లు వుండవలెనో అన్నాళ్లు కష్టసుఖములు మనకర్మప్రకారము అనుభవించిపోతాము. అంతే.'

'నిజముగా చావు అతి ఆనందకరమయినదే'

జ్యోతిక్ ఆకాశమువంక తేరిపారజూచి మణి తనవంకకు మృత్యుదేవతవలె వస్తున్నట్లు ఊహించాడు. కొంచెంసేపుండి జ్యోతిక్ అన్నాడు:

'మాక్షీ ఈరెండురోజులనుంచి నేను మణిని చూడనేలేదే'

'ఇంకోదిండియ్యనా అనుకోటానికి? జ్యోతిక్ కొంచెం పంచురసంత్రాగు నీగొంతెండిపోయి వుంటుంది'

'నిన్న వీలుపత్రం వ్రాసినాను, నీకు చూపించానా?'

'నాకు చూపించనవసరములేదులే జ్యోతిక్'

'నాతల్లి చనిపోయినప్పుడు నాకేమీ లేదుకదా. అంతా నీవే—నన్ను పెంచి పెద్దచేసినావు'

'ఈఇల్లు కొంచెము సొమ్ము తప్ప అంతా నీవు సంపాదించినదేకదూ జ్యోతిక్'

'అయితే యీఇల్లొకటీ చాలదా?'

'దీనినంతా క్రొత్తగా మార్పుచేసి కట్టించినది నీవే కాదూ'

'మణికి నీమీద చాలా ఆశఅని నమ్ముతాను'

'ఔనౌను. అది నాకుతెలుసును. నీవు కొంచెం విశ్రాంతితీసుకో'

'నాఆస్థిఅంతా మణికి వ్రాసియిచ్చాను. కానీ అంతా నీదేఅనుకో మాక్షీ. మణి నీమాట త్రోసివేయదు'

'దానినిగురించి నీకిప్పుడెందుకింతచింత?'

'నాకున్నదంతా నీదే. నీఋణము తీర్చుకోలేను. నావీలుపత్రముచూచి మరొకలాగు అనుకోకుమాక్షీ'

'జ్యోతిక్! బాగావుంది. నీ ఆస్తి మణికిస్తే నేనేమైనా అనుకుంటాననా? నేనంత తెలివిమాలినదాన్ననుకున్నావా? నాసంగతి నీకుతెలియదా?'

'నీకుకూడా...'

'జ్యోతిన్, డబ్బుతో నన్ను ఓదార్చడానికి చూస్తున్నావా? నాకు కోపంవస్తుంది, నీవట్లా మాట్లాడితే'

'మాక్షీ నీకు డబ్బుకన్నా ఎక్కువయింది ఏదైనా వుంటే యివ్వటానికి నేనెంత సంతోషపడతాను?

'అది నీవు యిచ్చేవున్నావు జ్యోతిన్. కావలసినదానికంటే ఎక్కువనేయిచ్చినావు' నాశూన్య గృహానికివచ్చి దీనికి జీవమిచ్చినావు. ఇది నేను ఎన్నితరాలనుంచో చేసుకున్నపూజ. నీవంత యిచ్చావుకాబట్టే యిప్పుడదంతా పోగొట్టుకుంటున్నాకూడా నేనేమి అనుకోడంలేదు. నేనిక ఏమి భరించలేను. ఒక్కటీ నాకువద్దు. అంతా మణికిచ్చివెయ్యి'

'అవును నీకు ప్రపంచసుఖాలమీద అభిరుచి పోయిందని నాకుతెలును. కాని మణి యింకా చిన్నపిల్ల పాపం'

'అలాచెప్పకు. నీఆస్థి వ్రాసియిచ్చావుసరే. ఇటుపైన ఆమెకు సుఖమెక్కడ? సంతోషమెక్కడ? అంతా అబద్ధము'

జ్యోతిన్ నిశ్శబ్దముగావుండి ఇది నిజమా అబద్ధమా అని తీర్మానించుకోలేక పోయాడు. మణికి తాను లేకపోతే ప్రపంచమంతా అంధకారమవుతుందా? అన్నిసుఖాలమీదా అభిరుచిపోతుందా? అని ఆకాశమువంకచూస్తూ ఆలోచనలో పడిపోయాడు.

'అవును యిది నిజమే. మేము వేలకొలదిసంవత్సరాలనుంచి చూస్తున్నాము. ప్రపంచసౌఖ్యములంతా పైఆడంబరములే. అవి శాశ్వతములుకావు' అని నక్షత్రాలు అతనికి చెప్పినట్లయింది. జ్యోతిన్ ఒక నిట్టూర్పువిడిచి 'మనము నిజముగా, శాశ్వతమైనదేదీ యియ్యలేముకదా?'

'నీవిచ్చినదేమీ స్వల్పముకాదు నాయనా. నీవామెకిచ్చినదానియొక్క విలువ గ్రహించగలశక్తి యామెకు కలుగవలెనే అని నాకోరిక'

'నాకా దానిమ్మపండురసం కొంచెమియ్యి దాహమవుతున్నది. నిన్న మణి యిక్కడికి వచ్చినదా మాక్షీ?'

'ఔను వచ్చింది. నీవు నిద్రపోతుంటే నీప్రక్కన చాలాసేపుకూర్చుని విసురుతూవుంది. మళ్లీ నీబట్టలుతుకుదామని లేచివెళ్లింది'

'ఎంత ఆశ్చర్యంగా వుంది! నేనప్పుడే కలగన్నాను. మణి నా గదిలో ప్రవేశించడానికి ప్రయత్నంచేస్తూన్నట్లు, తలుపు కొద్దిగా తెఱచి వున్నట్లు, మణి తోసుకున్నాకూడా తలుపు తెరుచుకోనట్లు...మాక్షీ! నీవు చాలాదూరం పోతున్నావు. నేను చచ్చిపోతున్నానని మణికి ముందుగానే తెలియపఱుచు. లేకపోతే, నా చావు దానికి పిడుగులా వుంటుంది...'

'బాబా! ఈ శాలువ నీ కాళ్లమీద కప్పకో చల్లగా అవుతున్నాయి'

'వద్దు మాక్షీ, నామీద ఏమిచేయవద్దు—నేను మోయలేను.'

'ఈ శాలువ ఎవరల్లినారో నీకు తెలుసునా? మణి నీ కోసరం అల్లింది. రాత్రులు నిద్రపోకుండా మేల్కొని నీ కోసం యిది అల్లింది. నిన్ననే ముగించింది'

'జ్యోతిన్ అది తనచేతులలో మెల్లగా తీసుకొని తడవిచూచాడు. ఆ వూలుయొక్క మృదుత్వం మణిదేనని భావించాడు. ఆమెయొక్క ప్రేమమయమైన తలపులతో ప్రతిరాత్రియు అల్లుచున్నట్లు కనపడిందతనికి. అది వూలుతోమాత్రమే గాక ఆమెచేతితోకూడా చేయుబడినది గనుక, మాక్షీ దానిని తనకాళ్లమీద వేసినప్పుడు ప్రతిరాత్రియు మణి తన అలసిపోయిన పాదాలకు ఉపచర్య చేస్తున్నట్లు ఉంది జ్యోతిన్‌కి.

‘మాషీ, మణి కల్లడం రాదనుకున్నాను. దాని కల్లడం అంటే యిష్టంలేదు కదూ?’

‘మనస్సుంటే ఏదైనా నేర్చుకోవడం ఎంతసేపు? నేనే నేర్పించాను. అయితే చాలా తప్పులున్నాయిందులో’

‘తప్పులుంటే నేమిలే. మనమేమి దీన్ని వస్తుప్రదర్శనానికి పంపించం కదా? నా కాళ్లు వెచ్చగా కప్పుకోడానికి ఇది చాలదూ?’ ఆ శాలువను తనచేత్తో మెల్లగా తడుపుతూ, మణి అది అల్లడానికెంత ప్రయాసపడిందో అని యోచించాడు.

‘మాషీ, క్రింద డాక్టరున్నాడా’?

‘అవును అత నీ గాత్రి యిక్కడే వుంటాడు’

‘నాకు నిద్రపోయేందుకు మందు యివ్వవద్దని అతనితో చెప్పు. దానివల్ల నాకు నిజమైన విశ్రాంతిలేదు; పైగా నా బాధ నెక్కువచేస్తుందే గాని తగ్గించదు. నన్ను మేలుకొనే వుండనీ మాషీ. నా పెండ్లి శ్రావణ మాసంలో పున్నమనాడు రాత్రి కదా అయింది? నీకు జ్ఞాపకముందోలేదో, నేను జ్ఞాపక పరుస్తాను. ఈ వేళ మణిని రెండునిముషములు యిక్కడికి వచ్చిపొమ్మను. ఏమి పలుకవు? నాకేమాత్రమైనా వుద్రేకం పనికి రాదని డాక్టర్ చెప్పినాడా ఏమి? పరవాలేదులే, ఈ వేళ గనుక మణితో రెండునిముషములు మాట్లాడితే, ఆనక నాకు మందుగాని ఏదీ వద్దు. నాకీ సంతోషమే చాలు.........మాషీ యెందుకలా ఏడుస్తావు? నా కేమీ పరవాలేదు. ఈ వేళ నా హృదయం ఆనందంతో నిండివుంది. అందుకనే మణిని చూడవలెనంటున్నాను......వద్దు, వద్దు మాషీ నీ వేడిస్తే యింక నేను చూడలేను. ఈ నాలుగురోజులుగ నీవేమీ పలకకుండా వున్నావు. ఈ వేళ యెందు కేడుస్తున్నావు?

“జ్యోతిన్, దుఃఖించి, దుఃఖించి నా కళ్లల్లో నీళ్లన్నీ అయిపోయా యనుకున్నాను గాని యింకా చాలా వున్నాయి. ఇక నేను సహించలేను బాబా నేనేం చేయను?’

‘మాషీ నీవు విచారపడవద్దు. నేను చూడలేకుండా వున్నాను. మణిని పిలు! మా పెండ్లిదినం జ్ఞాపకం చేయ్యాలి’

‘నేను పోతున్నాను బాబా నీ కేమైనా కావాలంటే, సాంభు యిక్కడనే వుంటాడు పిలు’

మాషీ మణిగదిలోనికి పోయింది ఏడుస్తూ.

జ్యోతిన్ ఎవరో వస్తూన్న పదశబ్దము విని ఆతురతగా ‘మణి’ అని కేక వేశాడు.

‚నేను సాంభుని బాబూ, నన్ను పిలిచారా, అయ్యా?’

‚మీ యజమానురాలిని పిలు’

‚ఎవరినయ్యా?’

‚అమ్మగారిని’

‚అమ్మగారింకా రాలేదండీ’

‚రాలేదా! ఎక్కడినుంచి?’

‚శీతారామపురంనుండి’

‚ఎప్పుడు వెళ్లారు?’

‚మూడురోజు లయింది.’

ఒకక్షణం జ్యోతిన్ దేహమంతా, చలనములేక తిమ్మిరిపట్టినట్లైపోయింది. తను ఆనుకొనివున్న దిండుమీదనుండి క్రిందకు జారిపోయాడు. కాళ్లమీద వున్న శాలువను దూరముగా త్రోసేశాడు. చాలా సేపటికి మాషీ జ్యోతిన్‌దగ్గరకు వచ్చింది. అతను మణినిగురించి మళ్లీ అడగనేలేదు. మఱచిపోయినాడు కదా అనుకొంది మాషీ.

‚మాషీ నిన్న నాకు వచ్చినకల చెప్పానా నీతో?’

ఏమి కల?’

‚మణి నా గదిలోకి రావడానికి ప్రయత్నిస్తూన్నట్లు, తలుపు ఎంతకు తెఱచుకోనట్లు, ఇప్పుడు

నాకు తెలిసింది, కడాపటివరకు మణి నా దగ్గరకు రాక బైటనే వుంటుంది'

మాషీ బదులు చెప్పలేదు తానుకల్పించిన భావనా స్వర్గమంతా తల్లక్రిందులైందని తెలుసుకొంది. దైవ సంకల్పమును మన మడ్డగించలేము కదా అనుకొంది.

'మాషీ నీవు నాయందు వుంచిన ప్రేమ జన్మ జన్మానికి తరగదు. నేను నాతో తీసుకొనిపోవుటకు నా ప్రాణము నీ యొక్క మాతృప్రేమతో నింపివుంచు కున్నాను. వచ్చే జన్మలో నీవు నాకూతురిగా పుడు తావు అప్పుడు నేను అసమానమైన ప్రేమతో నిన్ను పెంచుతాను'

'ఏమి? మళ్లీ ఆడపిల్లగానే పుట్టమంటావా, కొడుకుగా పుట్టాలని ఎందుకు ప్రార్థించకూడదూ?'

'వూహు! కొడుకుగా వద్దు, నీవు నీ చిన్నతనంలో వున్న సౌందర్యముతో నాయింటికి రావాలి. అప్పు డెట్లా శృంగారిస్తా ననుకున్నావు?'

'ఇంక ఎక్కువ మాట్లాడవద్దు జ్యోతిన్. పడుకో'

'నీకు 'లక్ష్మి' అని పేరుపెడుతాను.'

'అది చాలా పాతకాలపు పేరే'

'అవును నీవు పూర్వకాలపు మాషీవి. నువ్వు నీ చక్కని పూర్వకాలపు నడతలతోనే నా యింటికి రావాలి'

'నేను నీ యింటికి దురదృష్టమైన యీ ఆడపుట్టు కతో వచ్చి, నీమీద భారంవేయడానికి నాకిష్టంలేదు'

'మాషీ నీవు నన్ను బలహీనుడనని, అన్ని కష్టముల నుంచీ దూరం చేయాలని అనుకుంటున్నావు'

'నాయనా! నేను స్త్రీని. స్త్రీకి సహజమైన ప్రేమతో నీకు ఏ కష్టములు రాకుండా కాపాడా లని, ప్రయత్నించాను గాని, అది నా తరమా?'

'మాషీ! నే నీ జీవితములో నేర్చుకున్న పాఠాన్ని నిదర్శనంగా చూపడానికి వేళలేదు గాని నాకై జన్మకై నా పనికివస్తుంది. అప్పుడు పురుషు డేంచేయ గలడో చూపించగలను. వారు వారియొక్క సంతో షానికై పాటుపడటం కపటం, స్వలాభాపేక్ష కాకూడదు?'

'బాబా, నీ వెంతచెప్పినా సరే, నీ వందరికి అంతా యిచ్చినావే గాని, నీవు నీ స్వంతమునకై ఒకటి అను భవించలేదు'

'నన్ను గురించి ఒకవిషయంలో మాత్రం సంతోష పడుతాను. ఏమంటే నా ఆనందములో ఏ కార్యము తొందరపడి చేయలేదు. బలవంతముగా ఒకటీ నేను చేయించనూలేదు. ఎందుకంటే అసత్యం నన్ను తృప్తిపరచలేదు. కాబట్టి నేనింకా కాచుకొని వుండ వలసివచ్చిది. బహుశః సత్యమే ఆఖరుకి నాకులాభ కారిగా వుంటుందేమో? ఆ వచ్చే వారెవరుమాషీ?'

మాషీ ఆప్రక్కగదిలోకి పోయి చూచివచ్చింది.

'ఎవరులేరు జ్యోతిన్, వూరికే వుండు. అదుగో డాక్టరు వస్తున్నాడు'

డాక్టర్:–మీరు జబ్బుమనిషిదగ్గర వుండకూడదు. ఆయనను వూరికే కలతపెట్టుతారు. ఇతను నా అసి స్టెంటు. ఇత నిక్కడుంటాడు. మీరు వెళ్లి విశ్రాంతి తీసుకోండమ్మా కొంతసేపు'

'మాషీ నీవు పోవద్దు. నేను నిన్ను పోనియ్యను'

'సరే బాబా నేనామూల కూర్చునివుంటాను, నీవు పండుకో'

'వద్దు నీవు నా ప్రక్కనే కూర్చోవాలి. నీచెయ్యి నేను ఆఖరివరకు వదలను. నేను నీ చేతిమీదుగానే పెరిగాను. నీచేతుల్లో నుంచే దేవుడు నన్ను తీసుకొని పోవాలి'

'సరే అయితే మీ రిక్కడే వుండండి. అయితే మాత్రం మాట్లాడించవద్దు. జ్యోతిన్ బాబూ! నీవు మందు తీసుకునే వేళయింది.'

'నాకా? మందుకు వేళయిందా? మందులకు వేళ ఎప్పుడో అయిపోయింది. ఇంక మందు యివ్వడం నన్ను ఏమార్చడమే. నాకు చావంటే భయం లేనే లేదు మాషీ! ఆ డాక్టరును పంపించై. నాకు నీవు తప్ప ఎవరు అక్కరలేదు. ఏదీ అక్కరలేదు.'

'నేను డాక్టరును గనుక చెపుతున్నాను. ఈ గడబిడంతా నీకు హాని చేస్తుంది జ్యోతిష్ బాబూ'

'అట్లయితే నీ వింక పో డాక్టర్! నీవుండి యింకా నన్ను తొందర చేయవద్దు. మాషీ! వెళ్లినాడా లేదా? ఆ! వెళ్లినాడా? నీ వింకరా, నా తల నీ వొళ్లో పెట్టుకో...'

'అట్లనే జ్యోతిష్ నీ వింక నిద్రపోవూ?'

'మాషీ నన్ను నిద్రపొమ్మని చెప్పవద్దు. నేను నిద్రపోతే మరి లేవను. నే నింకా కొంచెంసేపు మేలుకొని వుండాలి. నీకు శబ్దం వినపడుతూ వుందా? ఎవరో వచ్చేటట్లు వుందే?

'జ్యోతిష్ ఒక్కసారి కండ్లుతెఱచిచూడు, మణి వచ్చింది'

'ఎవరు వచ్చింది? కలా?'

'కలగాదు బాబూ, మణివాళ్ల తండ్రితోకూడా వచ్చింది'

'ఎవరు నీవు?'

'నీకు తెలీదా అది మణి'

'మణీ! ఆ తలంపుతెఱచుకుందా?'

'అవును బాబా ఆ తలంపుచూడు బార్లా తెఱచి వుంది.'

'కాదు మాషీ—ఆ కాలువకాదు. అదంతా వట్టి కల్ల'

'అది కాలువ కాదు జ్యోతిష్—అది మణి నీ కాళ్ల మీద పడివుంది. నీచెయ్యి మణి తలపైన పెట్టి ఆశీర్వాదం చెయ్యి బాబా. మణీ, అట్లా ఏడువకు యిప్పటినుంచీ. యింకా దానికి వేళవుందిలే. కొంత సేపు వూరుకో......'

(రవీంద్రుని ఆంగ్లకథనుండి).


# జ్వరబాధితులకు హెచ్చరిక!

చలిచలిగా కొంతసేపు వుండి, అది క్రమంగా హెచ్చయి, తర్వాత మాడుపోటు, నుదురునొప్పి, కళ్లల్లో మంట, జ్వరం హెచ్చడం తగ్గడం, యివన్నీ శరీరంలో వున్న విషోద్రేకంచేత కలుగుతాయి. జ్వరంవల్ల పుట్టబడ్డ యీ విషం నరముల్ని, కండరముల్లోవుండే గ్రంథుల్ని అశక్తివంతములుచేసి, మనిషికి నిస్త్రాణ కలుగజేస్తుంది. సాధారణంగా తినే ఆహారమును తింటే అశక్తివంతముగా వున్న యీ అవయవాలు తట్టుకోలేవు. అంచేత 'హార్లిక్సు'ని ఇస్తే యీ అవయాలు త్వరలో శక్తివంతము లౌతాయి. ఇది డాక్టర్ల సలహా. ఇది నూటికి నూరుపాళ్లు జీర్ణశక్తి కలది. త్వరలో శరీరానికి దారుఢ్యము నిస్తుంది.

హార్లిక్సును యీ రోజునే కొని వాడండి—ప్రతిచోటా దొరుకుతుంది.